## ఉన్నత విద్యామండలి ఛైర్మన్‌ను కలిసిన రెక్టార్, రిజిస్ట్రార్

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ నూతన రెక్టార్ డాక్టర్ ఎ.దామోదరం, రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.జయలక్ష్మి సోమవారం తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డిని, కార్యదర్శి శ్రీరాం వెంకటేష్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు రెక్టార్, రిజిస్ట్రార్‌ను అభినందించారు. పరిశోధన, నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట వేస్తూ విద్యార్థులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెంపొందించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు.



బాలకిష్టారెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న దామోదరం

## ఎప్‌సెట్ కౌన్సెలింగ్ ప్రారంభం

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ ప్రవేశాల విభాగంలో సోమవారం ఎప్‌సెట్ కౌన్సెలింగ్ ప్రారంభమైంది. ప్రవేశాల విభాగం డైరెక్టర్ డాక్టర్ బి.బాలునాయక్ పర్యవేక్షణలో సిబ్బంది విద్యార్థుల ధ్రువపత్రాలు పరిశీలించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 వరకు కొనసాగిన ఈ కౌన్సెలింగ్‌లో మొత్తం 640 మంది విద్యార్థులకు గాను 602 మంది హాజరయ్యారు. ఈ నెల 28వ తేదీ వరకు కౌన్సెలింగ్ కొనసాగుతుందని బాలునాయక్ తెలిపారు.

## వన్‌టైం ఛాన్స్ పరీక్షల ఫీజు చెల్లించేందుకు గడువు పొడిగింపు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: సబ్జెక్టులు మిగిలిపోయి ఇంజినీరింగ్ పూర్తిచేయలేకపోయిన అభ్యర్థులకు జేఎన్‌టీయూ కల్పించిన వన్ టైం ఛాన్స్ (స్పెషల్ సప్లిమెంటరీ) పరీక్షల ఫీజు చెల్లించేందుకు ఈ నెల 25వ తేదీ వరకు గడువు పొడిగించారు. ఈ మేరకు వర్సిటీ పరీక్షల విభాగం డైరెక్టర్ డాక్టర్ జి.కృష్ణమోహన్‌రావు సోమవారం సర్క్యులర్ విడుదల చేశారు. రూ.5 వేల ఆలస్య రుసుముతో మాత్రమే ఈ గడువు వర్తిస్తుందని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. పరీక్షలు వచ్చే నెల మొదటి వారంలో ఉంటాయని, తొందరలో షెడ్యూల్ ప్రకటిస్తామన్నారు.

## జేఎన్‌టీయూలో 'వన్ టైమ్ చాన్స్' రిజిస్ట్రేషన్ పొడిగింపు

బాలానగర్: బాలానగర్: జేఎన్‌టీయూ 'వన్-టైమ్-చాన్స్' పరీక్షలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ గడువును పొడిగిస్తున్నట్లు సోమవారం పరీక్షల విభాగం డైరెక్టర్ కృష్ణమోహన్‌రావు తెలిపారు. బీటెక్, బీ ఫార్మసీ, ఎంటెక్, ఎం ఫార్మసీతో పాటు అన్ని విభాగాల కోర్సులకు ఈ పొడిగింపు వర్తిస్తుందని పేర్కొన్నారు. రూ. 5 వేల ఆలస్య రుసుముతో అభ్యర్థులు ఈనెల 25వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు జేఎన్‌టీయూహెచ్ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని సూచించారు.

## జర్మనీకి జేఎన్‌టీయూ బృందం

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ అధ్యాపకుల బృందం జర్మనీకి బయలుదేరి వెళ్లింది. జర్మనీ రాయుంట్లింగెన్, కాసెల్ యూనివర్సిటీలతో చేసుకున్న ఒప్పందంలో భాగంగా సీఎస్ఈ, ఎనర్జీ సిస్టమ్స్ కోర్సులను జేఎన్‌టీయూ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే గతేడాది ఈ కోర్సుల్లో ప్రవేశాలు తీసుకున్న విద్యార్థులకు తరగతులు కొనసాగుతున్నాయి. జర్మనీలో పరిస్థితులు, పరిశోధన అవకాశాలు, పారిశ్రామిక అభివృద్ధి తదితరాలను అధ్యయనం చేసేందుకు వర్సిటీ అకడమిక్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ డాక్టర్ వి.కామాక్షిప్రసాద్, ఎనర్జీ సిస్టమ్స్ అధ్యాపకుడు డాక్టర్ ఎం.టి.నాయక్, సీఎస్ఈ అధ్యాపకుడు డాక్టర్ రమణయ్య బృందం సోమవారం రాత్రి జర్మనీకి బయలుదేరి వెళ్లింది. వీరు ఈ నెల 28వ తేదీ వరకు పలు అంశాలపై ఆయా వర్సిటీల ప్రతినిధులతో చర్చిస్తారు. గతేడాది వీసీ డాక్టర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి, మాజీ రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు జర్మనీకి వెళ్లి వచ్చారు. తర్వాత జర్మనీ వర్సిటీల ప్రతినిధులు జేఎన్‌టీయూను సందర్శించారు.

## జేఎన్‌టీయూ వన్‌టైం చాన్స్ గడువు పొడిగింపు

- రూ.5వేల పెనాల్టీతో 25లోగా దరఖాస్తుకు అవకాశం
- జూలై మొదటి వారంలో పరీక్షలు

హైదరాబాద్ సిటీ, జూన్ 22 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ వన్‌టైం చాన్స్‌కు దరఖాస్తు గడువును పొడిగించారు. బ్యాక్‌లాగ్ సబ్జెక్టులను క్లియర్ చేసుకోవాలనుకునే అభ్యర్థులు రూ.5వేల రుసుముతో ఈ నెల 25లోగా దరఖాస్తు చేసుకోవాలని పరీక్షల విభాగం డైరెక్టర్ జి.కృష్ణమోహనరావు ప్రకటించారు. జేఎన్‌టీయూ క్యాంపస్‌లోనే జూలై మొదటి వారంలో పరీక్షలు నిర్వహిస్తామని, టైంటేబుల్‌ను త్వరలోనే వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతామని ఆయన పేర్కొన్నారు.



శిక్షణ పూర్తి చేసుకున్న వారితో అధికారులు